# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

ఆదివారం, నవంబర్ 5, 2023 పేజీలు :




కండువా కప్పగానే అయిపోతుందా

## కడుపులో ఉండాలి

**-కార్యకర్తను బలవంతంగా పార్టీలో చేర్చుకుంటున్నారు కాంగ్రేస్ అభ్యర్థి సింగపురం ఇందిర**

**లింగాల ఘనపురం, నవంబర్ 4, మనం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీ అభ్యర్థి దగ్గర మంచి పేరు రావాలనె ఆశతో గ్రామాలల్లోని కాంగ్రేస్ కార్యకర్తలు, నాయకులను బలవంతంగా తీసుకవెల్లి పార్టీ కండువా కప్పుతున్నారని, ఆ కండువా కప్పగానే బిఆర్ఎస్ కార్యకర్త కాదని, కడుపులో నుండి రావాలని, అది కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులకు సాధ్యం కాదని కాంగ్రెస్ నియోజకవర్గం అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. శనివారం మండలంలోని కుందారం, చీటూరు, కొత్తపల్లి, వనపర్తి గ్రామాలల్లో పర్యటించారు. అనంతరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రాణ త్యాగాల పునాదులపై కూర్చున్న ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు రాష్ట్రంలో మద్యాన్ని ఏరులై పారిస్తూ పిల్లల నుండి మొదలుకొని పెద్దల వరకు మద్యానికి బానిసలు కావడంతో కుటుంబాలు వీధిన పడుతున్నాయి అన్నారు. ప్రజలు కలలు కన్న తెలంగాణ రాష్ట్రం ఇదేనా ఎన్నికల ముందు ఇచ్చిన -మిగతా 2లో



## తండాల తండ్లాటను ఎడబాపింది కేసీఆరే

- తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి, గ్రామాలకు దీటుగా అభివృద్ధి
- బిఆర్ఎస్ తోనే తండాలకు మంచి భవిష్యత్తు
- డోలు కొట్టి దరువేసి ముసలవ్వలతో ముచ్చట్లు..
- పాలకుర్తి నియోజకవర్గంలోని తండాల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ధూమ్ దాం ప్రచారం



పెద్దవంగర (పాలకుర్తి నియోజకవర్గం), నవంబర్ 4, మనం న్యూస్ : తండాల తండ్లాటను ఎడబాపింది కేసీఆరే తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గ్రామాలకు దీటుగా అభివృద్ధి చేసింది బిఅర్ఎస్ ప్రభుత్వం బిఅర్ఎస్ తోనే తండాలకు మంచి భవిష్యత్తు ఉంటుంది మీరు అండగా నిలవండి. మీకు అండగా నేను ఉంటాను అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా, పాలకుర్తి నియోజకవర్గం, పెద్ద వంగర మండలంలో కాన్వాయ్ గూడెం - కొత్త తండా, రాజ్ మాన్ సింగ్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని మేఘ్యా తండా, అమర్ సింగ్ తండా, శంకర్ తండా, రంగి తండా, చిట్యాల పరిధిలోని శాంక్రు తండాలలో తండా బాట చేపట్టారు. అలాగే ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లను స్వయంగా కలిశారు. వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకుంటూ ఓటు వేయమని అభ్యర్థిస్తూ మంత్రి ఆయా తండాల్లో పర్యటించారు. డోలు కొట్టి దరువేశారు ముసలవ్వలతో, ముసలయ్యలతో ముచ్చట్లు పెట్టారు. ఈ సందర్భంగా మంత్రికి తండావాసులు ప్రత్యేకించి మహిళలు సంప్రదాయ పద్ధతుల్లో డప్పు చప్పుళ్ళు, నృత్యాలతో బతుకమ్మలతో ఎదురేగి కుంకుమ తిలకం దిద్ది, ఎడ్ల బండి పై ఊరేగిస్తూ మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా తండాల్లో వేర్వేరుగా జరిగిన సభలలో మంత్రి మాట్లాడారు. ఒక్కో తండాను రూ. 100 కోట్లకు తగ్గకుండా అనేక అభివృద్ధి పనులతో, సంక్షేమ కార్యక్రమాలతో గతంలో కనీవినీ ఎరగని రీతిలో తండాలను సైతం గ్రామాలకు ధీటుగా అభివృద్ధి పరచిన ఘనత, చరిత సీఎం కేసీఆర్ కి దక్కుతుందన్నారు. గతాన్ని గుర్తుకు తెచ్చుకోండి, ప్రస్తుతాన్ని గమనించండి. విశ్లేషణ చేసుకోండి. ఓటు హక్కు ను బాగా ఆలోచించి వినియోగించుకొండి. అభివృద్ధికి -మిగతా 2లో

## చేతులు జోడించి అడుగుతున్నాం గెలిపించండి

- మీ రుణం ఉంచుకోం అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటాం
- అభివృద్ధి చేయడమే పల్లా నైజం
- పల్లాకు పట్టం కడితే పల్లెలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయి
- కాంగ్రెస్ కు ఓటు వేస్తే కరువు వస్తుంది
- అస్వస్తతతో ప్రచారానికి పల్లా దూరం కుటుంబ సభ్యుల ప్రచారం
- గడపగడప తిరిగి ప్రచారం నిర్వహించిన తల్లి, కొడుకు
- భర్త కోసం ప్రచార హెూరు చేతులు జోడించి ఓటు అడిగిన నీలిమ





**జనగామ, సెప్టెంబర్ 04, మనం ప్రతినిధి :** నియోజకవర్గ జనాబా జనగామను అభివృద్ధి చేసుకోవడానికి రాజేశ్వర్ రెడ్డిని గెలిపించండి అభివృద్ధి అంటే ఏంటో చూపించి జనగామ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటాం క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన పల్లాకు పట్టం కడితే పల్లెలు పట్టణాలు భాగుపడుతాయని, కాంగ్రెస్ కు ఓటు వేస్తే కరువు వచ్చి అరిగోస పడాల్సిన పరిస్తితి ఏర్పడుతుందని పల్లా సతీమణి నీలిమ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం జనగామ జిల్లా కేంద్రంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి సతీమని నీలిమ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా జనగామలో పలు వార్డులలో ఇంటింటా ప్రచారం నిర్వహించి చేతులెత్తి నమస్కరించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రాంత అభివృద్ధి కోసం పల్లాను గెలుపించుకుంటే పలు పరిశ్రమల ఏర్పాటుతో పాటు నిరుద్యోగ నిర్మూలన కోసం ముందడుగు వేసేవారిలో మొదటి వాడుగా పల్లా రాజేశ్వర్ రెడ్డి ఉంటాడని అన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి స్వల్ప అస్వస్తతకు గురికావడంతో ప్రచారంలో భాగంగా పల్లా సతీమణి నీలిమ, కార్యకర్తలు, అభిమానులు పెద్దవిత్తున జిల్లా కేంద్రంలో ప్రచారం నిర్వహించడంతో ఓట్ల పండగ వాతావరణం తలపించింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావ్ పంపిన రామ బాణాన్ని తిరిగి అసెంబ్లీకి పంపిస్తే జనగామ -మిగతా 2లో

## పాలకుర్తి బరిలో యశస్విని రెడ్డి అభ్యర్థిత్వ నిలిచేనా ..

### -యశస్విని రెడ్డి పోటీ నిబంధనలకు విరుద్ధమని నోటీసులు జారీ

**పాలకుర్తి, నవంబర్ 4, న్యూస్ :** పాలకుర్తి కాంగ్రెస్ పార్టీలో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. పాలకుర్తి రాజకీయం రోజుకో మలుపు తిరుగుతొంది. తెలంగాణ రాష్ట్ర రాజకీయ చూపు మొత్తం పాలకుర్తి నియోజకవర్గం పైనే ఉంది. పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని హనుమాండ్ల యశస్విని రెడ్డి పోటీపై అడ్వకేట్ రాకేష్ కుమార్, సామాజిక కార్యకర్త శివకుమార్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఎలక్షన్ కమీషన్ కు, జనగామ కలెక్టర్ కు లేఖలు ద్రావమగా కాంగ్రెస్ అభ్యర్థిని హనుమాండ్ల యశస్విని రెడ్డి పోటీ నిబంధనలకు విరుద్ధమని నోటీసులు జారీ చేశారు. 183 రోజులు దేశంలో నివసించలేదని లెఖలో పేర్కొన్నారు. కనీసం 180 రోజులు దేశంలో నివసించకపోతే ఓటు హక్కు కోల్పోతారని తెలిపారు. ఇప్పటికే ఝాన్సీ రెడ్డి పౌరసత్వాన్ని హైదరాబాద్ కలెక్టర్ నిరాకరించారు.

## బిఆర్ఎస్‌లో చేరిన రాకేష్ రెడ్డి



**హనుమకొండ, నవంబర్ 4, మనం న్యూస్ :** హైదరాబాద్ తెలంగాణ భవన్ లో బిఅర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్ రెడ్డి, 2 వ డివిజన్ కార్పొరేటర్ రవి నాయక్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షులు అరూరి రమేష్, మాజి ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేతులు జోడించి అడుగుతున్నాం గెలిపించండి



**మొదటి పేజీ తరువాయి....** నియోజక వర్గం కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి చెందడం కాయమని అన్నారు. ఒక పక్క రాజకీయ నాయకులు, మరో ప్రక్క పల్లా కుంటుంబ సభ్యులు ప్రచారం నిర్వహించడంతో జనగామ ప్రాంతం గులాభిమయంగా మారినట్లు అనిపించింది. ఈ సందర్భంగా అనురాగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో కన్నీరు పెట్టుకున్న తెలంగాణ ప్రాంత ప్రజలు కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరడంతో ప్రతి వారు సంతోషంగా ఉన్నారని అన్నారు. కెసిఆర్ అంటేనే అభివృద్ధి, అభివృద్ధి అంటేనే కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తండాల తండ్లాటను ఎడబాపింది కెసీఆరే

**మొదటి పేజీ తరువాయి....**అండదండగా ఉండండి. అన్నారు. డప్పు కొట్టి, దరువేసి సాంలా తండాలో గిరిజనుల కోరిక మేరకు రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి డప్పు కొట్టి, దరువేసి తండా లో ప్రజల్లో ఉత్సాహం నింపారు.ముసలవ్వలతో ముచ్చట్లు కాన్వాయ్ గూడెం లో ముసలవ్వ తో బాగున్నావా అవ్వా కొడుకు, బిడ్డలు ఎంత మంది వాళ్ళు మంచిగా చూసుకుంటున్నారా అని బాగోగులు తెలుసుకొని పించన్ వస్తుందా అని అడిగి మీ పెద్ద కొడుకు కెసిఆర్ కు అండగా నిలవాలి అంటూ తనకు ఓటు వేయమని అభ్యర్థించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

### -కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అరూరి







**హనుమకొండ సుబేదారి, నవంబర్ 4, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 1 వ డివిజన్ ముచ్చెర్ల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుండి 70 మందికి పైగా యువకులు శనివారం హన్మకొండ లోని వర్ధన్నపేట బిఅర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు అరూరి రమేష్ సమక్షంలో బిఅర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వీరందరికీ అరూరి రమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసిఆర్ 2023 మానిఫెస్టో కి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అభివృద్ధి చేసిన బిఅర్ఎస్ పార్టీ ప్రజలు ఆదరిస్తారని పార్టీలో చేరిన వారిని సముచిత స్థానం ఇచ్చి వారిని కాపాడుకుంటమాని అన్నారు.పార్టీలో చేరిన వారిలో సుమన్, శ్రావణ్, వెంకటేష్, సాగర్, రాజు, కిషోర్, సాయి, చిరంజీవి, కుమార్, రాజు, వెంకటేశ్,ప్రవీణ్, రమేష్, సునీల్, అనివర్ష్, కట్టయ్య, విష్ణు, శ్రీకాంత్, చందు, రజినీకాంత్ వీరితో పాటు పలువురు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షులు శ్రీధర్, మార్కెట్ డైరెక్టర్ విజయ్, నాయకులు చల్లా వెంకట్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### అమ్మమ్మకు సారు ఆసరా...

# ఎమ్మెల్యే నరేందర్‌కు చిన్నారుల బాసట



**వరంగల్ టౌన్, నవంబర్ 4, మనం న్యూస్ :** ముఖ్యమంత్రి కేసీఆర్ ముసలవ్వలకు ఇస్తున్న ఆసరా పెన్షన్ వారికి ఎంతో బరోసానిస్తున్న విషయం మనకు తెలిసిందే అయితే ఆ ఆసరా పెన్షన్ డబ్బులు కొందరు చిన్నారుల ద్వారా ఎమ్మెల్యే నరేందర్ కు చేరాయి. అదేంటని అనుకుంటున్నారా ........నియోజకవర్గంలోని 41వ డివిజన్ చెందిన కోట లాస్య ఏంజెల్, విహారిక ఏంజెల్, గగన్ శౌర్య అనే చిన్నారులకు తమ అమ్మమ్మకు కేసీఆర్ అందిస్తున్న నెలవారీ పెన్షన్ నుండి కొంత మేర తన మనవరాళ్లకు అందించింది అయితే ఆ చిన్నారులు ఆ డబ్బులను ఖర్చు చేయకుండా గల్లగురిగిలో దాచుకుని ఎన్నికల వేళ పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ గొప్పగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న నరేందర్ కు మా వంతు సాయం చేయాలని ఆకుతోట కన్వెన్షన్ లో ఉన్న ఎమ్మెల్యే నరేందర్ వద్దకు వచ్చి ఆ దాచుకున్న గల్లగురిగి మొత్తాన్ని ఎమ్మెల్యే నరేందర్ చేతికందించి మా భవిషత్తు బాగుండాలంటే మీరు మళ్ళీ గెలవాలి, గెలుస్తారు అంకుల్ అంటూ చిన్నారు కాసేపు ఎమ్మెల్యేతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆ చిన్నారులను ఆలింగనం చేసుకొని కృతజ్ఞతలు బెటా అంటూ ఆశీర్వదించారు.

### కండువా కప్పగానే

# అయిపోతుందా కడుపులో ఉండాలి

**మొదటి పేజీ తరువాయి....** హామీలను మరిచి అధికారంలోకి రావడం కోసం మళ్లీ మాయమాటలు చెబుతున్నారన్నారు. 10 సంవత్సరాల పాలనలో నేటికి ఎంతో మంది పూరి గుడిసెలో నివసిస్తున్నారని, ఇంతవరకు రేషన్ కార్డులు రాలేదని, దళిత బంధు ఎంత మందికి ఇచ్చావో చెప్పాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేని నువ్వు మళ్లీ గద్దెనెక్కితే తెలంగాణ ప్రజలు అప్పుల ఊబిలో ఇరుక్కుపోతారన్నారు. చదువుకున్న యువత నేడు ఎంతోమంది ఉద్యోగాలు రాక మనస్థాపానికి గురై పోతున్నారన్నారు. నువ్వు ఇచ్చిన లక్ష ఉద్యోగాల హామీ ఏమైంది అన్నారు. తెలంగాణ యువత నిరుద్యోగులకు నువ్వు ఏం చేశావు ఉద్యోగాలు రాక తల్లిదండ్రులను పోషించలేక అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. గ్రామానికి 10 బెల్ట్ షాపులు వచ్చాయి. బంగారు తెలంగాణలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేవు, గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడింది కానీ ప్రతి గ్రామంలో 10 బెల్ట్ షాపులు ఉన్నాయన్నారు. యువతను మద్యానికి బానిసలుగా మార్చి వారి జీవితాలను అంధకారం చేశావని అన్నారు. గ్రామాల్లో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలను మండలంలో ఉన్న కొంతమంది బిఆర్ఎస్ దొంగ నాయకుల ప్రలోభాలకు బెదిరింపులకు గురిచేస్తూ బిఆర్ఎస్ పార్టీలో చేరాలంటూ మధ్యరాత్రి తీసుకువెళు _న్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే బడుగు బలహీన వర్గాలలో వెలుగు వస్తుందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 250 యూనిట్ల ఉచిత విద్యుత్, ప్రతి మహిళకు 2500 పెన్షన్, 400 రూపాయల కే గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం, వృద్ధులకు వితంతువులకు 4000 రూపాయల పెన్షన్, రైతులకు కౌలుదారులకు, 16 వేల రూపాయల పంట సహాయం, భూమి లేనిది నిరుపేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు, చదువుకునే విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తుంది అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేని ముఖ్యమంత్రిని జరగబోయే ఎన్నికల్లో ఓడించి తన ఫామ్ లో విశ్రాంతి తీసుకునే విధంగా చేయాలని ప్రజలను కోరారు. నిరుపేదల కష్టాలు తీరాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలంటే ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేసి రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి అన్నారు. అదేవిధంగా నెల్లుట్ల గ్రామంలోని 4 గురు వార్డు సభ్యులతో పాటు150 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారని తెలిపారు. కుందారం, చీటూరు, కొత్తపల్లి, వనపర్తి గ్రామాల నుండి 250 మంది కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి నరసింహులు (శివ) రాష్ట్ర యువజన నాయకుడు కీసర దిలీప్ రెడ్డి, జిల్లా నాయకులు బిట్ల బాబు, పోరెడ్డి మల్లారెడ్డి, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు అనిల్, మండల కోఆర్డినేటర్ సదానందం, సర్పంచులు సుగుణ, ఐల మల్లేష్, విజయ మనోహర్, ఎంపిటిసి రజిత ఉపేందర్, ప్రచార కార్యదర్శి నీలం మోహన్, వడ్డీచర్ల ఉపసర్పంచ్ వెంకటేష్, మండల మహిళ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, దామోదర్, మండల యూత్ అధ్యక్షులు సంపత్, గడ్డం యాదగిరి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్, నవంబర్ 4, మనం న్యూస్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి శ్రీ భద్రకాళి అమ్మ వారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భద్రకాళి అమ్మ వారి పాదల వద్ద నామినేషన్ పత్రాలు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హన్మకొండ ఆర్డిఓ ఆఫీస్ లో నామినేషన్ పత్రాలు దాఖలు చేసారు.

## ఎన్నికల ప్రచారంలో గులాబీ మయమైన గ్రామాలు



**నల్లబెల్లి, నవంబర్ 04, మనం న్యూస్ :** నల్లబెల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మూడు చెక్కలపల్లి, భూల్యా తండా, ఎర్ర చేరువు తండా, వేద నగర్, శంశాబాద్, పాత గోవిందాపూర్, కొత్త గోవిందాపూర్, లైన్ తండా, కొండాపూర్, ఆసరవెల్లి గ్రామాల్లో పర్యటించారు. ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి ఓట్లు అభ్యర్థిస్తూ ప్రసంగంలో భాగంగా గిరిజనుల పోడు భూములకు పట్టాలిచ్చిన ప్రభుత్వాన్ని ఆదరించాలని, అసెంబ్లీ వేదికగా నర్సంపేట ఖ్యాతిని వినిపించిన నాకు మాత్రమే ఓట్లు అడిగే హక్కు ఉందని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాల కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని ఈ సందర్భంగా కోరారు. మళ్లీ కారు గుర్తుకు మద్దతుగా నిలిచి బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిద్దాం అన్నారు. అప్పటికి ఇప్పటికి నియోజకవర్గంలోని గ్రామాల్లో ఎంత అభివృద్ధి జరిగిందో ప్రజలు గమనించి మరోసారి ఆశీర్వదించి ఈ ప్రాంత ప్రజలకు సేవచేసే భాగ్యాన్ని కల్పించాలని కోరారు.

# రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

**-పార్టీ జిల్లా కార్యదర్శి గంగాం నరసింహారెడ్డి**




**నర్మెట్ట, నవంబర్ 4, మనం న్యూస్ :** దేశంలో, రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని 55 ఏళ్లు దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని పార్టీ జిల్లా కార్యదర్శి గంగం నరసింహారెడ్డి అన్నాడు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం మచ్చుపాడు, ఆగపేట, నర్మెట్టకు చెందిన 100 మంది నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ లో చేరిన సందర్భంగా వారికి కండువాకప్పి మాట్లాడారు. జడ్పిటిసిగా, ఎమ్మెల్యేగా దశాబ్దన్నర కాలం పాటు సేవలందించిన అభివృద్ధి ప్రదాత కొమ్మూరు ప్రతాపరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. బంగారు తెలంగాణ బంగారు తెలంగాణ అంటూ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాలను మరిచిన కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశాడని అన్నారు. లక్ష కోట్లతో నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు బీటలు వారి పొంగిపోయి కూలడానికి సిద్ధంగా మారిందని లక్షల కోట్ల రూపాయలు నీటి పాలయ్యాయాన్ని తెలిపారు. ఈ సందర్భంగా రంగు కొమురయ్య, రంగు శ్రీను, సంకటి కరుణాకర్, మేక బుచ్చయ్య, కొలపురి కుమార్, మేక కరుణాకర్, బైరగోని రాజు, ఎండి రఫీ, కొంపల్లి మధు, లింగాల ప్రశాంత్, కాసు కనకరాజు, మామిడాల శ్రీకాంత్, కొంపెల్లి సురేష్ నీల రజనీకాంత్, రంగు పవన్, కొంపల్లి శేఖర్, హరిగల సాయి, మామిడాల ఆదర్శ్, అంబేద్కర్ ప్రశాంత్, కొల్లాపూరి తరుణ్ కుమ్మరి, కుంట్ల మధు, రమేష్, చిన్న తదితరులు చేరారు. కాగా ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి కుమారస్వామి పరిధిలో యాదగిరి, గొల్లపల్లి అంజయ్య, ఇనుగాల రవీందర్ రెడ్డి, భానుక శివరాజ్ యాదవ్, బుర్ర నరేష్, కోట నాయక్, ప్రశాంత్, రమేష్, రాజు, శ్రీనివాస్, బండి అశోక్, ప్రజ్ఞాపురం శ్రీధర్, కన్యమైన రామకృష్ణ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య వైద్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజయ్య



**రఘునాథపల్లి, నవంబర్ 4, మనం న్యూస్ :** ఆరోగ్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే, రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఖిలాషాపూర్ క్రాస్ రోడ్ లో ఆర్ఎంహెచ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాటికొండ క్రాంతి రాజ్-సింధూరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆరోగ్య మల్టీ స్పెషాలిటీ క్లినిక్ ను స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తాటికొండ రాజయ్య ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రఘునాథపల్లి మండల ప్రజలకు, పిల్లలకు అత్యాధునిక వైద్య సేవలు అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ఆసుపత్రిని ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ఆసుపత్రిలో పిల్లలకు, పెద్దలకు అన్నిరకాల వైద్య సేవలు, అన్ని రకాల ల్యాబ్ పరీక్షలు అందించడం జరుగుతుంది అని అన్నారు. అదేవిదంగా అత్యవసర వైద్యం అవసరమైన వారికీ సైతం వైద్యం అందుబాటులో ఉండే విదంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆన్లైన్ ద్వారా అనుభవజ్ఞులైన డాక్టర్ల చేత ఆధునిక వైద్యం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫాతిమా మేరీ, డాక్టర్ విరాజ్-శీతల్, జనగామ జిల్లా జడ్పిటిసిల పోరం అధ్యక్షుడు బొల్లం అజయ్, జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు పోకల శివకుమార్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రోళ్ల కుమార్ గౌడ్, జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, నియోజకవర్గ మహిళా ఇంచార్జ్ మడ్లపల్లి సునీత, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్, జిల్లా రైతుబంధు సమితి సభ్యురాలు దోనికెల రమాదేవి, బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు తిప్పారపు మమత, మార్కెట్ డైరెక్టర్ శివరాత్రి రాజు, ఆసుపత్రి ఇంచార్జి తిప్పారపు బాబురావు రమ్య, నాయకులు నామాల బుచ్చయ్య, బొంగు అయిలయ్య, దుబ్బాక హరీష్, శాగ సురేష్, ముసిపట్ల అశోక్, సర్పంచులు, ఎంపీటీసీ లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మూడవసారి ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించనున్న కేసీఆర్

**-పల్లా విజయం నల్లేరు మీద నడకే...**

**-బారి మెజార్టీ దిశగా బిఆర్ఎస్..**

**-బిసి ల ఐక్యత, రాజ్యాధికారం కోసం.... ఉన్న ఊరు కన్న తల్లిని మరువలేను**

**-ఢిల్లీకి రాజు అయినా తల్లికి కొడుకే...**

**బీఆర్ఎస్ రాష్ట్ర నేత పొన్నాల లక్ష్మయ్య**



**జనగామ, సెప్టెంబర్ 4, మనం ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఢిల్లీ కి రాజైన తల్లికి కొడుకే. ఇంత రాజకీయా అనుభవం ఉన్న నేను చరిత్రలోనే నా లాంటి వారు మార్పుకోరుకున్నారంటే మీరు అర్థం చేసుకోవాలని. ప్రజల జీవన ప్రమాణాలు మార్చాలి అనే విధానాన్ని బలంగా తీసుకున్న నిర్ణయం తో బీసీ లకు అన్యాయం జరుగుతుందని భావించి తీసుకున్న నిర్ణయాన్ని జనగామ ప్రజలు స్వీకరిస్తారు స్వీకరించారు కూడా అని మాజీ టీపీసీసీ అధ్యక్షుడు బీఆర్ఎస్ రాష్ట్ర నేత పొన్నాల లక్ష్మయ్య అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలోని పొన్నాల లక్ష్మయ్య నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల మద్దతు కూడగట్టుకొని బిసిల రాజ్యదికోసం పొన్నాల ఉంటాడని... దొంగ సర్వేలు పైసలు వెచ్చించి చేపించారని, అన్ని వర్గాల అభివృద్ధి కోసం మార్పు కోసం గౌరవం కోసం మాత్రమే నేను పార్టీలో చేరానని...కేసీఆర్ నాయకత్వం లో పలు కార్యక్రమాలు చుసి అతని సింద్ధాంతలు నమ్మి బిఆర్ఎస్ కు వచ్చానని, ప్రభుత్వం సొమ్ము ప్రజల చెంతకు చేరడమే అనేది తన పాలనా ఎంతో గొప్పదవడానికి ఒక నిదర్శనం అని అన్నారు..అందుకే కేసీఆర్ మూడవ సారి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నట్లు మరియు దేశంలో ఇరవై నాలుగు గంటల కరెంటు ఇవ్వడం ఎంతో గొప్ప విషయం. దౌర్భాగ్యం ఏంటిది అంటే ఇక్కడ 24 గంటలు కరెంటు ఇస్తూ ఉంటే కాంగ్రెస్ 5 గంటలు ఇస్తాం అంటే ఏంటో అర్థం కావట్లేదని.. మెరుగైన వసతులు ప్రజలకు కల్పించే విధంగాల ముందుండే వాడు మీ పొన్నాల లక్ష్మయ్య అని గుర్తుంచుకోవాలిని అన్నారు....పల్లా విజయాన్ని ఎవరు ఆపలేరు ఆ విజయం నాల్లేరు మీద నడకే... బారి మెజార్టీ తో జనగామలో బి ఆర్ఎస్ విజయం సాధిస్తుందని దానికి మా కార్యకర్తలు అహర్నిశలు కష్టపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బండ యాదగిరి మాజీద్ ముస్లిం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## హెచ్ఎంలను సస్పెండ్ చేయాలంటూ విద్యార్థులు ధర్నా...



**నర్మెట, నవంబర్ 4, మనం న్యూస్ :** మాటిమాటికి తమను దూషిస్తున్న హెచ్ఎం ఇరుపసారయ్య దొర పిఈటి శ్రీనివాసలను వెంటనే సస్పెండ్ చేయాలని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు శనివారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు నర్మెట్ట చౌరస్తాకు చేరుకొని గంటకు పైగా రాస్తారోకో అనంతరం పాఠశాలలో నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న డిటిడివో ప్రేమకథ, ఏసీఎమ్ఓ శ్రీరాములు, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, ఎస్ఐలు కన్నబోయిన శ్రీకాంత్ లు పాఠశాలకు చేరుకొని విద్యార్థినుల నుండి విషయాలు అడిగి తెలుసుకున్నారు. హెచ్ఎం ను సస్పెండ్ చేసే వరకు తాము నిరసన ఆపబోమని బోజనాలు సైతం చేయమని తెలపడంతో విద్యార్థుల నుండి లిఖిత పూర్వక ఫిర్యాదును అందుకున్న డిటిడిఓ హెచ్ఎం ఇరుపసారయ్యలను సెలవుపై వెళ్లాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు విద్యార్థులకు న్యాయం చేయాలంటూ పాఠశాల ముందు నిరసన నినాదాలు తెలిపారు. విచారణ అనంతరం శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని డిటిడిఓ నాయకులకు సూచించారు. కార్యక్రమంలో తరిగొప్పుల ఎస్సై దూధిమెట్ల నరేష్, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లి నామినేషన్ ఖర్చులకు సర్పంచ్ విరాళం



**మేడిపల్లి (తొర్రూరు), నవంబర్ 4, మనం న్యూస్ :** పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నామినేషన్ ఖర్చుల నిమిత్తం తొర్రూరు మండలం మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సాయిలు - మాధవి దంపతులు రూ.10 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. శనివారం వారు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని కలిసి ఆ మొత్తాన్ని అందచేశారు. అలాగే మంత్రికి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి వారిని సన్మానించి వారికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## వర్ధన్నపేటలో కొనసాగుతున్న బిజెపి ప్రచారం



**వర్ధన్నపేట, నవంబర్ 4, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని 3 వ వార్డు లో పర్యటించి ఓటర్లను కల్సి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఓటర్ల కు వివరిస్తూ బిజెపి పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొండేటి శ్రీధర్ ఓటర్ల ను వేడుకున్నారు.

# పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలపై ఖండన

### - జడ్పిటిసి అనిత రమేష్



**భీమదేవరపల్లి, నవంబర్ 4, మనం న్యూస్ :** మండలంలోని ముల్కనూర్ లో భారతీయ రాష్ట్ర సమితి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జడ్పిటిసి వంగ రవీందర్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ హాజరై హుస్నాబాద్ శాసనసభ్యులు ఒడితల సతీష్ కుమార్ పై కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్ కొత్తకొండ లో మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలపై అనిత రమేష్ జడ్పిటిసి వంగ రవీందర్ ఖండించారు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి లేదా ప్రజలకు చేయబోయే అభివృద్ధి గురించి మాట్లాడాలి కానీ వ్యక్తిగత విషయాలపై, వ్యక్తి పర్సనాలిటీ పై వ్యక్తిగతంగా మాట్లాడడం మానుకోవాలని హెచ్చరించారు. పారాషూట్ లీడర్ పొన్నం ప్రభాకర్ కరీంనగర్ లో చెల్లుబాటు కాని రూపాయి ఇక్కడ ఎలా చెల్లుబాటు అవుతుందని అక్కడి ప్రజలు ఆయనను మూడు పర్యాయాలు డిపాజిట్ దక్కకుండా ఓడించారని అక్కడ కూడా బీసీ ప్రజలే కదా ఉంది మరి అక్కడ చెల్లుబాటు కాని వ్యక్తి హుస్నాబాద్ లో ఏ విధంగా చెల్లుబాటు అవుతారు అని విమర్శించారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాంగ్రెస్ హయాంలో 1.8 టీఎంసీలుగా ఉండే ప్రాజెక్టును కెసిఆర్ స్వయంగా పరిశీలించి 8.43 టీఎం సీలకు పెంచారని గౌరవెల్లి భూ నిర్వాసితుల పై కపట ప్రేమ చూపిస్తున్నారని వారితో దొంగ కేసులు వేయించి సతీష్ బాబు కి ఎక్కడ పేరు దక్కుతుందోనని ప్రాజెక్టు పూర్తి కాకుండా అడ్డు పడుతున్నారని ప్రతిపక్షాలు కావాలని జాప్యం జరిగే విధంగా అడ్డు తగిలాయని విమర్శించారు. ఇకనుండి ఎమ్మెల్యే పై ఘాటు వ్యాఖ్యలు చేసినచో గ్రామాలలో కార్యకర్తలు అందరూ తగిన బుద్ధి చెబుతారని విమర్శించారు. పొన్నం ప్రభాకర్ బేషరతుగా సతీష్ బాబు కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాడుగుల కొమురయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు శనిగరపు సదానందం ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మండల సురేందర్ ఎంపీటీసీలు అప్పని పద్మ, బొల్లంపల్లి రమేష్, మాజీ ఎంపీపీ సంగ సంపత్, కొత్తకొండ అభివృద్ధి కమిటీ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, దార్ణ శ్రీనివాస్, మేక లాజరస్, సల్వాల తిరుపతి, ఎల్తురు ప్రభాకర్, మోరే సంజీవ్, ఇల్లందుల బాబు, అప్పని బిక్షపతి, రచ్చ సంపత్, గడ్డం వెంకన్న ,అంబాల చక్రపాణి, జనగం సమ్మయ్య, గుడి కందుల పూర్ణచందర్, కొమ్ముల నాగేష్ మొదలవారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మీ దీవెనలు ఇవ్వండి

### - పరకాల నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తా..
### -బిజెపి కార్యకర్తలు విస్తృత స్థాయి సమావేశంలో డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు



**పరకాల, నవంబర్ 4, మనం న్యూస్:** జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మీ దీవెనలు ఇవ్వండి పరకాల నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తానని పరకాల నియోజకవర్గ బీజేపీ పార్టీ అభ్యర్థి పగడాల కాళీ ప్రసాదరావు అన్నారు. పరకాల పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి సమావేశంలో పాల్గొన్న డాక్టర్ కాళీ ప్రసాద్‌రావు పరకాల పట్టణంలో శనివారం బిజెపి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బీజేపీ నియోజకవర్గ కో కన్వీనర్ రతన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, గొర్ల కాపర్ల సంఘం చైర్మన్ రాజయ్య యాదవ్, పరకాల నియోజకవర్గ బిజెపి అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్‌రావు పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్‌రావు మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో తనకు ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చూపెడతానని తెలిపారు. ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకొని మన బిజెపి రాష్ట్ర ప్రభుత్వంలో జెండా ఎగురవేసేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మీ అందరి కృషి ఉంటే భారీ మెజార్టీతో గెలుపొందుతారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు తుపాకీ రాముడు కథలు చెప్పిన సీఎం కేసీఆర్ లక్ష కోట్ల ఆస్తులు సంపాదించుకున్నారని ఆరోపించారు. ఈ పదేళ్లలో రాష్ట్రాన్ని కేసీఆర్ ఐదు లక్షల కోట్లు అప్పుల పాలు చేశారన్నారు. పరకాల ఎమ్మెల్యే దోచుకుని దాచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏం లేదని ఎద్దేవా చేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా సంపాదించినది సరిపోలేదని ఇంకా మన ప్రాంతంలో ఏమైనా మిగిలి ఉంటే దోచుకునేందుకు మూడోసారి పోటీ చేస్తున్నడని అన్నారు. ప్రజలందరూ బాయ్ బాయ్ ధర్మరెడ్డి అని విడుకోలు పలుకుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి గురించి మాట్లాడుతూ ఇంతకు మునుపు మూడుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన సరిపోలేదని మరో మారు ప్రయత్నం చేస్తున్నాడని, నాకు మాత్రం ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి మీకు సేవ చేసుకుంటానని అన్నారు. ప్రతి కార్యకర్త ఒక కాళీ ప్రసాద్ అనుకొని 25 రోజులు కష్టపడితే బీజేపీ జెండా లక్ష మెజారిటీతో గెలుస్తుందని అన్నారు. రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని, ఈ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇచ్చి చూడండి.. నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేవు సాంబయ్య, దేవునూరి మేఘనాథ్, అసెంబ్లీ కన్వీనర ముల్క ప్రసాద్, కో కన్వీనర్ మాదారపు రతన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పి జయంతి లాల్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మేకల రాజు వీరు, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, సీనియర్ నాయకులు, పిట్ట వీరస్వామి, దుబాసి వెంకటస్వామి, ఆత్మకూరు ఎంపీటీసీ శ్రీమతి భయ్యా రమారాజు, ఆత్మకూరు మండలాధ్యక్షుడు ఇరుసడ్ల సదానందం, నడికుడ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, రూరల్ అధ్యక్షులు పుట్ట రవీందర్, పరకాల పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, పరకాల కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి ,%జూ% పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్ కుమార్, సర్వాపూర్ ఉప సర్పంచ్ దండు సురేష, పట్టణ ఉపాధ్యక్షులు నాగెల్లి రంజిత్, సంఘ పురుషోత్తం, మారేడు కొండ భాస్కరాచారి, మామిండ్ల సారంగపాణి, దారుణ నారాయణదాసు బలబద్ర రాజు, చెరుపల్లి సునీల్ ఒంటేరు వీరేష్, బొచ్చు దయాకర్, బొచ్చు సుమన్, మంద రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బుగులు వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**చిల్పూర్, నవంబర్ 4, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారి వార కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు రవీందర్ శర్మ, సౌమిత్ర రంగాచార్యులు, కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణం వేదమంత్రోత్సవాలతో కన్నుల పండుగగా జరిగింది. పరిసర గ్రామాల నుండి అనేక సంఖ్యలో భక్తులు హాజరైనారు. అంతేగాక హనుమకొండ, జనగామ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం స్వామి వారి కళ్యాణం లో పాల్గొన్న భక్తులకు హన్మకొండ కు చెందిన బొద్దిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, మౌనిక ప్రకాష్ రెడ్డి, రమాదేవి ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారిని లక్ష్మీప్రసన్న, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది విశాల్, వీరన్న, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు షాక్

**-చాప కింద నీరుల దూసుకెళ్తున్న బిజెపి...**
**-బిఆర్ఎస్ పార్టీ నుండి ముగ్గురు మాజీ ఎంపిటీసీలు చేరిక..**
**-బిజెపిలో చేరిన ముదిరాజులు, యూత్ నాయకులు**



**పరకాల, నవంబర్ 4, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గంలో చాప కింద నీరుల దూసుకెళ్తున్న బిజెపి పార్టీ ప్రతి గ్రామ గ్రామాన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి భారీగా బిజెపిలో చేర్చుకుంటున్న బిజెపి నాయకులు, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి. మాజీ ఎమ్మెల్యే మొలుగూరి చాకచక్యంగా వ్యవహరిస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ దళిత వర్గాలను బిజెపిలో భారీగా చేర్చుకున్నారు. పరకాలలో అన్ని వర్గాల ప్రజలను ఐక్యమత్యం చేస్తూ టిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలను నిర్వీర్యం చేస్తూ ప్రజలలో ఒక చైతన్యం నింపి బిజెపి పార్టీ ప్రతిష్టకు కృషి చేస్తున్నారు. శనివారం పరకాల బిజెపి పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు మాజీ ఎంపిటీసీ లు నార్లపూర్ గ్రామానికి చెందిన బండ రవీందర్, ధనుంజయ, పరకాల మండలం మల్లక్కపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపిటీసీ ధూమల కిషోర్, అదేవిధంగా పెద్ద రాజుపేటకు చెందిన ముదిరాజులకు, యూత్ నాయకులకు మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, బిజెపి నాయకుడు, గొర్ల కాపరుల సంఘం చైర్మన్ రాజయ్య యాదవ్ పార్టీలో చేరిన గువ్వ శరత్, గువ్వ గణేష్, యాట శ్రీకాంత్, గువ్వ తిరుపతి, వీర్ల రాజు, పల్లె రాజేష్, పాలకుర్తి అఖిల్, బొచ్చు శ్రీకాంత్, గువ్వ అనిల్, గువ్వ రాజేష్, గువ్వ దీక్షిత్, దామ అనిల్ లకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్తను తన కంటికి రెప్పలా కాపాడుకుంటానని పరకాల నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆర్పి జయంత్‌లాల్, దేవునూరి మేఘనాథ్, సంగ పురుషోత్తం, మార్క సునీల్, పాలకుర్తి తిరుపతి, దుబాసి వెంకటస్వామి, మంద రామేశ్వర్, సమ్మయ్య, బూత్ అధ్యక్షులు లక్క సతీష్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాయ మాటలను నమ్మితే మోసపోయినట్టే

**-గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపును ఎవ్వరూ ఆపలేరు**
**-ఇంటింటి ప్రచారానికి జన నీరాజనం**
**- టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి**



**మొగుళ్లపల్లి, నవంబర్ 4, మనం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలను నమ్మితే మోసపోతారనే విషయాన్ని ప్రజలు గ్రహించాలని బిఆర్ఎస్ జయశంకర్ భూపాలపల్లి అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. శనివారం ఆమె మొగుళ్ళపల్లి మండలంలోని పలు గ్రామాలలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని మమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని, భూపాలపల్లి ఎమ్మెల్యేగా గండ్ర వెంకట రమణారెడ్డినే ఎమ్మెల్యేగా గెలవబోతున్నారన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా మొగులపల్లి మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి ఎక్కడికి వెళ్లిన జన నీరాజనం పలుకుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. బిఆర్ఆర్ కార్యకర్తలంతా గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కొరకు ఉత్సాహంతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సంపెల్లి నరసింగరావు, జడ్పిటిసి జోరుక సదయ్య, మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ మోటే ధర్మన్న, చిట్యాల మార్కెట్ డైరెక్టర్ ముదుపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



**దామెర, నవంబర్ 4, మనం న్యూస్ :** నియోజకవర్గంలోని దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన యాదవ సంఘంకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేస్తూ భారాస నాయకులు పోలేపాక అర్జున్, దద్దు సంపత్, పోలేపాక అర్జున్ ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో 20 మందికి పైగా స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాటాడుతూ హనుమంతుడి గుడి లేని ఊరు లేదు, కేసీఆర్ పథకం చేరని ఇళ్ళు లేదు, అవిశ్రాంతంగా బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సంక్షేమం బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, ప్రపంచంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో అమలు చేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. పార్టీలో చేరిన వారిలో నానబోయిన శ్రీనివాస్, కడిదల కట్టయ్య, కన్నెబోయిన రాఘవులు, ఇట్టబోయిన మధుకర్, కన్నెబోయిన కొమురయ్య, నానబోయిన కుమారస్వామి, కన్నెబోయిన కుమారస్వామి, గాడిదల సమ్మయ్య, ఓదెల రవీందర్, జిట్టబోయిన గణేశం, జిట్టబోయిన రాజకుమార్, గడ్డం హరికృష్ణ, కాన్నెబోయిన చేరాలులతో పాటు తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎండి జాకిర్ అలీ, గ్రామ పార్టీ కూనాటి సునీల్ రెడ్డి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పోలేపాక సతీష్, సొసైటీ చైర్మన్ బొల్లు రాజు, నల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ లోకి బక్క... బిజెపి కి భారీ బొక్క

**-గులాబీ గూటికి బక్క నాగరాజు**
**-కేటీఆర్ సమక్షంలో గులాబీ తీర్థం**





**జనగామ, సెప్టెంబర్ 4, మనం ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా 2001 సంవత్సరంలో కేసీఆర్ వెంట ఉద్యమ బాటలో నడిచి పార్టీ పటిష్టతకు నడుము కట్టిన జనగామ ఉద్యమకారుడు బక్క నాగరాజు తిరిగి సొంత పార్టీలోకి అడుగులు పడ్డాయి. శనివారం తెలంగాణ భవన్లో కేటీఆర్ సమక్షంలో బక్క నాగరాజు గులాబీ గూటికి చేరారు. తెలంగాణ రాష్ట్రం అవతరించిన అనంతరం కొన్ని అనివార్య కారణాలవల్ల పార్టీకి దూరంగా ఉన్నారు. అనంతరం కాంగ్రెస్ బిజెపి పార్టీలలో చేరి పలు కార్యక్రమాలు నిర్వహించి జనగామ ప్రజల చేత బేష్ అనిపించుకున్న నాగరాజు సొంత పార్టీలో తీర్థం పుచ్చుకోవడంతో పార్టీలోని కార్యకర్తలు నాయకులు స్వాగతం పలికారు.

**బీఆర్ఎస్ లోకి బక్క ...బిజెపికి భారీ బొక్క**

గత కొన్ని సంవత్సరాలుగా బిజెపి పార్టీలో కీలకంగా పనిచేసి కార్యకర్తలకు మనోధైర్యాన్ని పెంచిన బక్క నాగరాజు శనివారం కేటీఆర్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకోవడంతో బిజెపి కి భారీ షాక్ తగిలింది.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



**పాలకుర్తి, నవంబర్ 4, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్వి రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని, కార్యకర్తలు సైనికుల పనిచేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. మండలంలోని ముత్తారం గ్రామ శివారు గుట్ట కింది తండాకు చెందిన వార్డు సభ్యులు భూక్య మల్లేష్, నాయకులు కునుసోత్ జలంధర్ ఆధ్వర్యంలో 100 మంది , దర్దేపల్లి గ్రామానికి చెందిన 30 మంది గ్రామ పార్టీ అధ్యక్షుడు భూమండ్ల దండయ్య, మాజీ సర్పంచ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో శనివారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలను ఝాన్సీ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు.నెల రోజులు కార్యకర్తలు యశస్విని రెడ్డి గెలుపు కోసం సైనికుల పనిచేయాలని కోరారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రెండో రోజు ఒక నామినేషన్ దాఖలు




**స్టేషన్ఘన్పూర్, నవంబర్ 4, మనం న్యూస్ :** రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా. పార్టీ అభ్యర్థిగా మారపాక రమేష్ నామినేషన్ రెండవ రోజు స్టేషన్ఘన్పూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామ్మూర్తికి అందజేశారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ తెచ్చుకున్నది నిరుద్యోగుల సమస్య తీర్చడం కోసమే ఎంతోమంది ఆత్మబలిదానాలు చేసుకున్నారు తెలంగాణ వచ్చి తొమ్మిది సంవత్సరాలైనా కెసిఆర్ ప్రభుత్వం ఏ ఒక్కరికి కూడా న్యాయం చేయలేదని ఎన్నో ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన కేసీఆర్ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని అనేక రంగాలలో ఉన్నటువంటి నిరుద్యోగులను బజారున పడేశారని వారు తీవ్రంగా విమర్శించారు. కేంద్రంలోనున్న బిజెపి రాష్ట్రములోనున్న భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాలు తెలంగాణ యువతను కార్మికులను విద్యార్థులను నట్టేట ముంచారని మద్యం షాపులను విచ్చలవిడిగా జరిపించి బానిసలుగా చేస్తున్నారని రైతులకు రావలసినటువంటి రుణమాఫీ మరియు బ్యాంకు రుణాలు ఇప్పటికీ చెయ్యలేదని వారు తీవ్రంగా విమర్శించారు. దేశంలోనే నెంబర్ వన్ తెలంగాణ రాష్ట్రమని చెప్పుకుంటున్న కెసిఆర్ ప్రభుత్వం అప్పుల లో నెంబర్వన్ గా ఉన్నదని ఇలాంటి ప్రభుత్వాన్ని ఇలాంటి ప్రజాప్రతినిధులను రానున్న శాసనసభ ఎన్నికలలో తప్పకుండా ఓడించేందుకే కేయూ విద్యార్థులు మరియు యువత నాకు స్వచ్ఛందంగా ప్రచారం చేయడానికి వస్తున్నారని గ్రామ గ్రామాన తిరిగి తెలంగాణ ద్రోహులను ఓడిస్తామని ఆయన అన్నారు. సమావేశంలో జక్కుల కృష్ణ. గుండెల్ని రాజు పార్నందు అభిషేక్ ఫార్మంది శ్రీను పాల్గొన్నారు.

# టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడిన భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కడియం శ్రీహరి



**స్టేషన్ఘన్పూర్, నవంబర్ 4, మనం న్యూస్ :** జిట్టగూడం గ్రామంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి టెలి కాన్ఫరెన్స్ కాల్ లో మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి రైతు కోఆర్డినేటర్ రాపోలు మధుసూదన్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్ గౌడ్ ఉప సర్పంచ్ మారపాక రాములు జిట్టగూడెం ఉప సర్పంచ్ రవీందర్ మాజీ సర్పంచ్ సానది సంధ్యా రాజు అక్కనపల్లి డ్రైవర్ వెంకటయ్య అక్కెనపల్లి సత్తయ్య క్లస్టర్ ఇంచార్జీలు, సభ్యులు,బూత్ కన్వీనర్లు పాల్గొనడం జరిగింది. తాటికొండ గ్రామం లో మరణించిన 6వార్డు లోని రాజారపు నర్సయ్య (75) మరణించగా ఘనపూర్ స్టేషన్ వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ మారపాక రాములు, వార్డు సభ్యులు మారపాక రేణుకా- ఎల్లస్వామి ,గ్రామ పెద్దలు మారపాక దేవదాసు,మారపాక జోజీ చాడ రాజుకుమర్, మారపాక సంపత్, బాణాల సమ్మయ్య, మారపాక రామచందర్,మారపాక నగేష్,మారపాక బాబు, రాజారపు యాదయ్య ,కుటుంబ సభ్యులు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఈ ఒక్క నెల నాకోసం పని చేయండి మిగతా 5 ఏండ్లు మీకు సేవ చేస్తా

### -వరంగల్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్, నవంబర్ 4, మనం న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే,ప్రస్తుత బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో 32,33,34,35,36,39 డివిజన్ల 100 ఓట్ల బాధ్యులతో ఆకుతోట కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశానికి శాసనమండలి డిప్యూటీ చేర్మెన్, బిఆర్ఎస్ వరంగల్ తూర్పు ఎన్నికల ఇంచార్జ్ బండా ప్రకాష్, ఎమ్మెల్యే, బిఆర్ఎస్ వరంగల్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్, ఖాదీ బోర్డ్ చేర్మెన్ మౌలానా హాజరై ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాల పట్ల వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బండా ప్రకాష్ మాట్లాడుతూ ...సాధించుకున్న తెలంగాణ బంగారు తెలంగాణ దిశగా సాగుతున్నాం మనం కార్యకర్తలుగా నిరంతరం ప్రజల్లో ఉండి కేసీఆర్ అభివృద్ధి సంక్షేమం ప్రజలకు కళ్ళకు కట్టినట్టు వివరించాలి ఎమ్మెల్యే నరేందర్ ఈ తూర్పు నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేశారు ఆ చేసిన అభివృద్ధిని కాలనీలోని ప్రగతిని కేసీఆర్ సర్కారు ద్వారా లబ్ది పొందిన ప్రతి ఒక్కరినీ కలసి ఖులంకషంగా అర్థమైయ్యే విదంగా వివరించి ఓటు అభ్యర్థించాలి కేసీఆర్ గెలుపు ఆవశ్యకత కాంగ్రెస్ బీజేపీ తెలంగాణలో దుర్మార్గంగా వ్యవహరిస్తున్న తీరు ప్రజల్లోకి తీసుకెళ్లాలి కాంగ్రెస్ పాలకుల హత్య రాజకీయాలు, బీజేపీ పార్టీ మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెట్టె విషయాన్ని ప్రజల్లో ఎండగడుతూ కేసీఆర్ మ్యానిఫెస్టోను బలంగా ప్రజల్లోకి తీసుకొని పోవాలన్నారు. నరేందర్ గెలుపుతో ఈ నియోజకవర్గ అభివృద్ధి ముందుకు సాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ...ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వనా బిఆర్ఎస్ సర్కార్ ప్రజలకు గొప్ప పాలన అందిస్తుందని మన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని పోయి వారికి అర్థమయ్యే విదంగా వివరించాలి ప్రతి డివిజన్ లో డివిజన్ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా ముందుకు కదలాలి బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోని ప్రజల్లో వివరించాలి లీడర్లు కార్యకర్తల మధ్య సమన్వయంతో పని చేసి మన పార్టీని గెలుపుకు కృషి చేయాలి. 4100 కోట్ల అభివృద్ధి పనులకు ప్రజలకు వివరించి ప్రతి డివిజన్ లో జరిగిన అభివృద్ధి వివరిస్తునే ప్రతి డివిజన్ లో ప్రారంభించిన అభివృద్ధి పనులు,నిధుల కేటాయింపు వారికి తెలిపి ఎన్నికలు అయిపోగానే పనులు పూర్తి అవుతాయని తెలిపి కేసీఆర్ సంక్షేమం అందని ఇల్లు లేదు లబ్ధిదారులను కలవండి మునుముందు కేసీఆర్ సర్కారు వచ్చాక అమలు చేసే పథకాలను ఖుల్లం ఖుల్ల వివరించండి, ఒక పేద బిడ్డగా అభివృద్ధి చేయడమే ద్యేయంగా రాజకీయాలలోకి వచ్చాను 500 నౌకరితో ప్రారంభమైన జీవితం ఎన్నో ఓడు ఒడిదుడుకులతో ఒక కార్పొరేటర్ మేయర్ ఎమ్మెల్యేగా ఈ ప్రాంత ప్రజల అవకాశం కల్పించారు నాకు అవకాశం ఇచ్చిన నాటి నుండి నేటి వరకు ప్రజల కోసమే ప్రజల్లోనే ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్నాను, కరోనా కష్టకాలంలో ప్రజలకు 25వేల నిత్యవసర సరుకులు రేమిడిసివర్ ఇంజక్షన్లు, మన బిడ్డలు గొప్పగా బతకాలని కోచింగ్ సెంటర్ ఏర్పటు చేసాము వరదలు వస్తే ప్రజలను ఆదుకున్నాం ఈ కార్యక్రమాలు అన్ని ప్రజల్లోనే ఉన్నాయి. అన్ని విధాలా అండగా ఉన్నాను, పండుగ పబ్బాల్లో ప్రజలతో ఉన్నాను. ఇప్పుడు వచ్చే నాయకులు గీసుగొండ, వంచనగిరి వారి రౌడీ రాజకీయాలు ఇనేడ్లు వారి వల్ల గోసపడ్డ తీరు ప్రజలకు వివరించండి, ఈ ఒక్క నెల నాకోసం పని చేయండి మిగతా 5 ఏండ్లు మీకు సేవ చేస్తానన్నారు.

# అసెంబ్లీ ఎన్నికలపై ప్రజలకు అవగాహన

### -టేకుమట్ల ఎస్ఐ గట్ల సుధాకర్



**టేకుమట్ల, నవంబర్ 4, మనం న్యూస్ :** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు టేకుమట్ల మండలం కుందనపల్లి గ్రామంలో శనివారం రోజు ప్రజలతో ఎస్ఐ గట్ల సుధాకర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను మీ గ్రామంలో ప్రశాంతంగా జరిగేలా చూసుకోవాలని అన్నారు డబ్బుల పంపిణీ మరియు మద్యం పంపిణీ కి ఎవరైనా సహకరించినట్లయితే వారిపై చట్టరీత్యా చర్య తీసుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు ఎన్నికల ప్రచారంలో ఎలాంటి గొడవలకు పాల్పడకుండా ప్రశాంతంగా జరిగే విధంగా చూసుకోవాల్సిందిగా ప్రజలకు ఎస్ఐ గట్ల సుధాకర్ పలు అంశాలపై అవగాహన కల్పించారు ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నాయిని రాజేందర్

### -రిటర్నింగ్ అధికారికి 2 సెట్ల నామినేషన్ పత్రాలు ధాఖలు




**హనుమకొండ, నవంబర్ 4, మనం న్యూస్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నాయిని రాజేందర్ రెడ్డి రిటర్నింగ్ అధికారికి 2 సెట్లు నామినేషన్ పత్రాలు దాఖలు చేసారు. మొదటి సెట్ లో నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తం రావదాల్వి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, పిసిసి సభ్యులు ఇనుగాల వెంకట్రాం రెడ్డి తో కలిసి నామినేషన్ దాఖలు చేసారు.రెండవ సెట్ నామినేషన్ లో పిసిసి సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, మరియు మైనారిటీ సెల్ జిల్లా చైర్మన్ మిర్జా అజీజుల్లా తో కలిసి నామినేషన్ పత్రాలు దాఖలు చేసారు ఈ కార్యక్రమంలో ఏఐసిసి అబ్జర్వర్ సంజయ్ జాగిర్దార్, టిపిసిసి అధకార ప్రతినిధి డాక్టర్ రియాజ్, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, ఏఐసిసి ఎస్సి డిపార్టుమెంటు కో-ఆర్డి నేటర్, ఎస్సి డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ రామకృష్ణ, నాయకులు రాయరపు సాంబయ్య, నల్ల సత్యనారాయణ, మాడిశెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండిపెండెంట్ గా మరో రెండు నామినేషన్లు



**వర్ధన్నపేట, నవంబర్ 4, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా 107- వర్ధన్నపేట ( ఎస్సీ ) శాసనసభ నియోజకవర్గంలో నేడు రెండు నామినేషన్ దాఖలు శ్రీనేనా ప్రేమ్ రెడీ రిపీక ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఇసంపల్లి వేణు ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ నుండి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది.